



కొండూరు జాతీయ రహదారిపై

# ఘోర ప్రమాదం

- ఇద్దరు ఒడిశా కూలీలు మృతి
- పొట్టకూటి కోసం వచ్చిన కార్మికులపై మృత్యువు పంజా
- సంఘటన స్థలంలో ఒకరి.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరొకరు మృతి
- ఐదు రోజుల క్రితమే పనుల కోసం కొండూరుకు వచ్చిన కార్మికులు
- కుటుంబ సభ్యుల రోదనతో హృదయ విదారకంగా మారిన ఘటన

-వివరాలు 7లో..

ఆంధ్రప్రభ
చిత్తూరు । తిరుపతి
శనివారం | 1 ఆగస్టు 2026 | పేజీలు 16





## ఎవడ్రా..

# మమ్మల్ని ఆపేది...!?

- మట్టిని కొల్లగొడుతున్న మట్టి మాఫియా..!
- బట్లకనుపూరు చెరువులో యథేచ్ఛగా అక్రమ మట్టి తవ్వకాలు
- మూడు వేలకుపైగా ట్రాక్టర్ ట్రిప్పుల మట్టి తరలింపు ఆరోపణలు
- ప్రభుత్వ భూముల చదునుకు చెరువు మట్టే ఆధారం?
- రైతులకు సాగునీటి సమస్యలు తప్పవన్న ఆందోళన
- అధికారుల హెచ్చరికలను బేఖాతరు చేస్తున్న మట్టి దొంగలు
- తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్థుల విజ్ఞప్తి

-వివరాలు4లో..

ఓజిలి మండలం బట్లకనుపూరు గ్రామ పరిధిలోని దేవుని కండ్రిగ చెరువు అక్రమ మట్టి తవ్వకాలతో వివాదాస్పదంగా మారింది. చెరువు నుంచి భారీ ఎత్తున మట్టిని జేసీబీలు, ట్రాక్టర్ల సహాయంతో రాత్రింబవళ్లు తరలిస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా కలకలం రేపుతున్నాయి. ఇప్పటికే వేలాది ట్రాక్టర్ ట్రిప్పుల మట్టిని తరలించినట్లు గ్రామస్థులు చెబుతుండగా, ఆ మట్టిని ప్రభుత్వ మాగాణి భూముల్లో పోసి చదును చేసి వాటి విలువ పెంచుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవల రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ అక్రమ రవాణా ఆగలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ తవ్వకాల వల్ల చెరువు సహజ స్వరూపం దెబ్బతినడంతో పాటు వర్షాకాలంలో నీటి నిల్వ, సాగునీటి పంపిణీపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

- ఓజిలి, ఆంధ్రప్రభ

## చిత్తూరు జిల్లాలో 1.36 లక్షల

# ఓట్లు గల్లంతు..!

- ఎక్కడికి వెళ్లాయి ఈ ఓట్లు? ఏమై పోయాయి ?
- ఎస్ఐఆర్ ప్రక్రియలో భారీగా తగ్గిన ఓటర్ల సంఖ్య..
- మరణాలు, వలసలు, డూప్లికేట్ ఓట్లు, ఫారాల గందరగోళం, సాంకేతిక నిబంధనలే కారణమా?



చిత్తూరు జిల్లాలో ప్రత్యేక విస్తృత ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్)-2026 ప్రక్రియ అనంతరం విడుదలైన ముసాయిదా ఓటర్ల జాబితా రాజకీయంగా, పరిపాలనాపరంగా చర్చనీయాంశంగా మారింది. గతంలో జిల్లాలో 13,40,126 మంది ఓటర్లు ఉండగా, ప్రస్తుతం విడుదల చేసిన ముసాయిదా జాబితాలో 12,04,067 మంది మాత్రమే ఉన్నారు. దీంతో 1,36,059 మంది ఓటర్ల పేర్లు ముసాయిదా జాబితాలో కనిపించకుండా పోవడం రాజకీయ పార్టీలను, ఓటర్లను ఆందోళనకు గురిచేస్తోంది. జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈ తగ్గుదల నమోదైంది.

-వివరాలు8లో..

-చిత్తూరు బ్యూరో, ఆంధ్రప్రభ

## మహిళలదే.. 4

# నిర్ణయాధికారం



- తిరుపతి జిల్లాలో మొత్తం 14,81,603 మంది ఓటర్లు
- పురుషులు 7,20,329 మంది
- మహిళలు 7,61,188 మంది ఓటర్లు
- ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణలో తిరుపతి జిల్లా ముందంజ
- పారదర్శకంగా ఓటరు జాబితా తయారీ
- ఆగస్టు 30 వరకు అభ్యంతరాల స్వీకరణ
- అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం
- రాజకీయ పార్టీల సహకారంతో ఎస్ఐఆర్ విజయవంతం
- జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి వెంకటేశ్వర్

ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ 2026 కార్యక్రమంలో భాగంగా తిరుపతి జిల్లాకు సంబంధించిన ముసాయిదా ఓటరు జాబితాను కలెక్టర్ వెంకటేశ్వర్ శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ముసాయిదా ఓటరు జాబితా వివరాలు, క్లెయిమ్‌లు, అభ్యంతరాలు, కొత్త ఓటర్ల నమోదు, మ్యాపింగ్ ప్రక్రియ, అనామలీల పరిశీలన తదితర అంశాలను ఆయన పాత్రికేయులకు వివరించారు.

-తిరుపతి బ్యూరో , ఆంధ్రప్రభ

# రెండేళ్ల కూటమి ప్రభుత్వ అభివృద్ధిని చూడండి

- **ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**చిత్తూరు కార్పొరేషన్, జులై 31(ఆంధ్రప్రభ ):** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి స్థానిక ఎన్నికల్లో మద్దతుగా నిలవాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ప్రజలకు పిలుపునిచ్చారు. రెండేళ్ల ప్రభుత్వ పాలన - ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సాయంత్రం చిత్తూరు నగరపాలక పరిధిలోని రెండవ డివిజన్ పరిధిలో స్థానిక కూటమి నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడిచిన రెండేళ్లలో రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి వెళ్లి వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. చిత్తూరు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. గతంలో ఎన్నడూ లేనంతగా చిత్తూరులో రోడ్ల విస్తరణ, అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వివరించారు. అన్ని డివిజన్ పరిధిలోని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా సిమెంట్ రోడ్లు, కాలువలు నిర్మిస్తున్నట్లు వివరించారు. సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చమన్నారు. ఈ కార్యక్రమంలో చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, తెదేపా నియోజకవర్గ పరిశీలకులు కుమారి, కూటమి నాయకులు సీకే లావణ్య, కాజూరు బాలాజీ, నరేష్, డివిజన్, బూత్ ఇన్చార్జులు, మాజీ కార్పొరేటర్లు, స్థానిక తెదేపా కమిటీల సభ్యులు, డివిజన్ పరిధిలోని కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రజలకు కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్

## చీటీలు, అధిక వడ్డీకి డబ్బులు తీసుకుని మోసపోవద్దు

- **డీఎస్పీ డేగల ప్రభాకర్**



**పలమనేరు,జులై 31 (ఆంధ్రప్రభ):** పలమనేరు నియోజకవర్గ పరిధిలో చీటీలు మరియు అధిక వడ్డీలకు డబ్బులు తీసుకొని ప్రజలెవరూ ఇక మోసపోవద్దని డిఎస్పి డేగల ప్రభాకర్ సూచించారు.శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..ప్రజలు వారి అవసరాలకు అధిక వడ్డీలకు డబ్బులు తీసుకొని ఇబ్బందులు పడి అధిక వడ్డీలు చెల్లించామని తెలిపి పోలీసులకు ఇటీవలే ఫిర్యాదులు ఎక్కువయ్యాయన్నారు. అదేవిధంగా ప్రైవేటు చీటీ నిర్వాహకుల వద్ద ప్రజలు చీటీలు వేసి తాము నష్టపోయామని నిర్వాహకులు చేతులెత్తేస్తే ప్రజలు లబోదిబోమంటూ పోలీసుల వద్దకు ఫిర్యాదు చేస్తున్నారు. ఎన్నికల నేపథ్యంలో డాబాలలో మద్యం సేవించిన సమావేశాలు ఏర్పాటు చేసిన కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.డాబా హోటల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. డాబాలలో అందరూ కుటుంబ సభ్యులు వచ్చి ధైర్యంగా భోజనం చేసుకొని వెళ్ళవచ్చునని అన్నారు.ప్రజలు చీటీలు వేయాలనుకునేవారు రిజిస్ట్రేషన్,లైసెన్స్ ఉన్న సంస్థలలో చీటీలు వేసుకొని బెనిఫిట్స్ పొంది పిల్లల చదువుల కోసం చీటీలు నిర్వహించుకోవచ్చు నని ఆయన అన్నారు.

## మైనర్ బాలికపై లైంగిక దాడి ఆరోపణలు

### 13 ఏళ్ల బాలిక గర్భం దాల్చిన ఘటనతో కలకలం

**పుత్తూరు, జులై 31 (ఆంధ్రప్రభ):** పుత్తూరు మండలం మజ్జిగుంట ఎస్టీ కాలనీలో 13 ఏళ్ల మైనర్ బాలిక గర్భం దాల్చిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడంతో స్థానికంగా కలకలం రేగింది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు.ప్రాథమిక సమాచారం మేరకు, బాధిత బాలిక తన బాబాయి హరికృష్ణ తనపై లైంగిక దాడికి పాల్పడ్డాడని పోలీసులకు వాంగ్మూలంలో పేర్కొన్నట్లు తెలిసింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని బాధిత బాలికను తమ సంరక్షణలోకి తీసుకుని వైద్య పరీక్షల కోసం తరలించారు. ప్రస్తుతం బాధిత బాలిక వాంగ్మూలాన్ని పోలీసులు నమోదు చేస్తున్నట్లు సమాచారం. ఘటనకు సంబంధించిన అన్ని అంశాలపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరిస్తున్నామని, అధికారిక సమాచారం అనంతరం వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.బాధితురాలు మైనర్ కావడంతో ఆమె గుర్తింపునకు సంబంధించిన ఎలాంటి వివరాలను వెల్లడించకుండా పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు అధికారికంగా వెల్లడికావాల్సి ఉంది.

## నియోజకవర్గ వ్యాప్తంగా

# 29 వేల 381 ఓట్ల తొలగింపు

- **ఆర్డీవో భవాని**

**పలమనేరు,జులై 31(ఆంధ్రప్రభ) :** నియోజకవర్గ పరిధిలో మొత్తం2లక్షల 72 వేల 326 ఓటర్లు ఉండగా 29,381 ఓట్లు ఓటర్లను జాబితా నుంచి తొలగించినట్లు ఆర్డీఓ భవాని వెల్లడించారు.ఈసందర్భంగా శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ..ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఈ ప్రక్రియ చేపట్టినట్లు ఆమె తెలిపారు.తొలగించిన ఓట్లలో మరణించిన వ్యక్తులు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు నివాసం మార్చుకున్నవారు, ఒకే వ్యక్తి పేరుతో ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన డూప్లికేట్ ఓట్లు, అలాగే నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నమోదులు ఉన్నాయని వివరించారు.అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన,బూత్ లెవల్ అధికారుల నివేదికలు, ప్రజల నుంచి అందిన అభ్యంతరాలు, దరఖాస్తులను పరిశీలించిన అనంతరమే ఓట్ల తొలగింపు జరిగినట్లు ఆర్డఓ స్పష్టం చేశారు.అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేరు ఓటర్ల జాబితాలో ఉందో లేదో ఒకసారి తప్పనిసరిగా పరిశీలించుకోవాలని ఆమె సూచించారు. పేరు లేకపోయినా, వివరాల్లో పొరపాట్లు ఉన్నా,నిర్ణీత గడువులో సంబంధిత దరఖాస్తులు సమర్పించి సవరణలు చేసుకోవచ్చని తెలిపారు.ఓటర్ల జాబితా పారదర్శకంగా, తప్పులు లేకుండా ఉండేలా ఎన్నికల సంఘం ప్రత్యేక చర్యలు చేపడుతోందని, ప్రజలు ఎలాంటి అపోహలకు గురికాకుండా అధికారిక సమాచారాన్నే విశ్వసించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.ఇందులో మున్సిపల్ కమీషనర్ లోకేష్ వర్మ మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



ఆర్డీవో భవాని

## అప్పులు తీర్చలేక మహిళ ఆత్మహత్య

**కుప్పం అర్బన్, జులై 31 (ఆంధ్రప్రభ) :** చేసిన అప్పులు తీర్చలేక ఓ మహిళ గురువారం అర్ధరాత్రి కుప్పం రైల్వే స్టేషన్ లో ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది.కుప్పం రైల్వే పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. నెల్లూరు జిల్లా చేజర్ల మండలం అదిరిపల్లి గ్రామానికి చెందిన సి.రాధ (37) బెంగళూరులోని ఓ ప్రైవేట్ సంస్థలో సాఫ్ట్వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నారు. ఈమెకు భర్త రవి తోపాటు ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. రాధా బెంగళూరులోని కేఆర్ పురంలో భర్త, పిల్లలతో కలిసి కాపురం ఉంటు న్నారు. చేసిన అప్పులు తీర్చలేక చనిపోతున్నట్లు ఆమె సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్యకు పాల్పడ్డారని కుప్పం రైల్వే ఎస్సై ఇ.వి.వి నరసింహం తెలిపారు. కుప్పం రైల్వే స్టేషన్ లో ఆత్మహత్య చేసుకున్న మహిళ ఘటనపై కుప్పం రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మీడియాకు తెలిపారు.


కుప్పం రైల్వే స్టేషన్ లో ఆత్మహత్యకు పాల్పడిన మహిళ రాధ

# అమరరాజ విద్యాలయంలో ఘనంగా అమరరాజ మోడల్ యునైటెడ్ నేషన్స్



కార్యక్రమంలో మాట్లాడుతున్న సంస్థ ప్రతినిధులు

**తవణంపల్లి, జులై 31(ఆంధ్రప్రభ) :** చిత్తూరు జిల్లా తవణంపల్లి మండలం దిగువమాఘంలోని అమరరాజా విద్యాలయంలో అమరరాజా మోడల్ యునైటెడ్ నేషన్స్ ఏ ఆర్ ఎం యు ఎన్-ఎడిషన్-2 కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని అమరరాజా గ్రూప్ హెడ్-హెచ్ఆర్ షేర్డ్ సర్వీసెస్ కె. నళినీ కుమార్, రాజన్న ఫౌండేషన్ సీఎస్ఆర్ హెడ్ ఆర్. సతీష్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.చిత్తూరు, తిరుపతి జిల్లాలకు చెందిన 11 సీబీఎస్ఈ పాఠశాలల నుంచి సుమారు 200 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగిన వివిధ కమిటీ సమావేశాల్లో విద్యార్థులు వివిధ దేశాల ప్రతినిధులుగా వ్యవహరిస్తూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న సమకాలీన సమస్యలపై చర్చలు, వాదోపవాదాలు నిర్వహించి, తీర్మానాలను రూపొందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, మోడల్ యునైటెడ్ నేషన్స్ వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, విమర్శనాత్మక ఆలోచనా విధానం, దౌత్య నైపుణ్యాలు, బృంద సహకార భావన, సమర్థవంతమైన సంభాషణా నైపుణ్యాలను పెంపొందిస్తాయని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ప్రపంచ దృక్పథాన్ని విస్తృతం చేయడంతో పాటు అంతర్జాతీయ సంబంధాలు, మానవ హక్కులు, న్యాయశాస్త్రం సివిల్ సర్వీసెస్ వంటి రంగాల్లో రాణించేందుకు బలమైన పునాదిని వేస్తాయని పేర్కొన్నారు.అమరరాజా విద్యాలయం ప్రిన్సిపాల్ ఎన్. జయశ్రీ మాట్లాడుతూ, విద్యార్థులను ప్రపంచ స్థాయి విద్యా ప్రమాణాలకు పరిచయం చేయాలనే లక్ష్యంతో వరుసగా రెండో ఏడాది ఏ ఆర్ ఎం యు ఎన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, ప్రపంచ పౌరసత్వ భావనను పెంపొందించే ఇటువంటి వినూత్న కార్య క్రమాలను భవిష్య త్తులో కూడా కొనసాగి స్తామని ఆమె తెలిపారు. కార్య క్రమంలో పాల్గొన్న విద్యార్థులు ఈ అనుభవం తమలో బహిరంగ ప్రసంగ నైపుణ్యం, సమస్యల పరిష్కార సామర్థం, అంత ర్జాతీయ అంశాలపై అవగాహనను మరింత పెంపొందించిందని ఆనందం వ్యక్తం చేశారు.


విద్యార్థికి బహుమతి అందజేత


**बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda — బ్యాంక్ ఆఫ్ బరోడా**

కె.టి.రోడ్ శాఖ, అన్నారావు సర్కిల్ దగ్గర, తిరుపతి - 517502

**సంక్షిప్త పద్ధతిన వాహనం ఇ-వేలం ప్రకటన**

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు/ హామీదారులకు తెలియజేయునది ఏమనగా పార్టీలు అమలు చేసిన తనఖా / ఋణ ఒప్పందం కింద సంక్రమించిన అధికారాలను ఉపయోగించి, క్రింద పేర్కొన్న తనఖాలో ఉన్న మోటారు వాహనాన్ని బ్యాంక్ తిరిగి స్వాధీనం చేసుకున్న / జప్తు చేయబడిన మరియు క్రింద పేర్కొన్న ఖాతా/ఖాతాలలో బకాయిలను వసూలు చేయడానికి వాహనం "ఎక్కడ ఉందో అలాగే", "ఎక్కడ ఉందో అలాగే" మరియు "ఏది ఉందో అలాగే" ప్రాతిపదికన విక్రయించబడునని ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| | |
|---|---|
| ఋణగ్రహీత/లు/హామీదారు | శ్రీ యు.వెంకటేష్ మరియు శ్రీమతి డి.లక్ష్మమ్మ, 3-20, రాములవారి గుడి వీధి, సుబ్బయ్య కాలనీ, అవిలాల తిరుపతి-517507 |
| వాహనం లోన్ ఖాతాలోని మొత్తం బకాయిలు | రూ.5,11,937.20/- తేదీ.30-07-2026 నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు కలిపి చెల్లించాలి |
| Vehicle Make<br>Model<br>RTO Regd No.<br>Regd. Date | Renault India Pvt Ltd<br>KWID RXT MT 1L SCE<br>AP 40 FS 7991<br>30.05.2025 |
| ఇ-వేలం తేది & సమయం<br>బిడ్ సమర్పించుటకు చివరి తేది | తేది:03-09-2026, మ॥ 02.00 నుండి సా॥06.00 వరకు<br>02-09-2026 05:00 వరకు |
| రిజర్వు ధర :<br>ధరావతు (ఇఎమ్‌డి) :<br>బిడ్ పెంపుదల మొత్తం : | రూ.3,50,000/-<br>రూ.35,000/-<br>రూ.10,000/- |
| ఇఎమ్‌డి డిపాజిట్ చేయవలసిన వివరములు | A.C No: 81160015180183, KT Road Branch Bank of Baroda, IFS Code: BARB0VJKTRO |
| వాహనం తనిఖీ తేది | తేది.24-08-2026 నుండి ఉ॥ 10.30గం.ల నుండి సా॥ 04.30గం.ల వరకు |

వేలం యొక్క నియమ నిబంధనల కొరకు https://www.bankofbaroda.in/e-auction ను & ఆన్‌లైన్ ఆక్షన్ పోర్టల్ https://baanknet.com. చూడగలరు.
ఆసక్తి గల బిడ్డర్లు బ్రాంచ్ మేనేజర్‌ను ఫోన్: 9154285335 నందు సంప్రదించవచ్చును.

తేది: 31-07-2026, ప్రదేశం: తిరుపతి — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా



**APTUS — ఆప్టస్ ఫైనాన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్**

8బి, దోషి టవర్స్, 205, పూనమల్లె హైరోడ్, కీల్‌పాక్,చెన్నై-600 010, టెలిఫోన్ నెం.044-4565 0003

**స్వాధీనత ప్రకటన అనుబంధం IV (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(1) క్రింద)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద దిగువ సంతకందారు **ఆప్టస్ ఫైనాన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయినందున మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసు జారీ చేసి సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల లోపు నోటీసులో పేర్కొన్న మొత్తం తిరిగి చెల్లించవలసిందిగా కోరడమైనది.
రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతడు /ఆమెకు సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **"లాంఛనప్రాయంగా స్వాధీనం"** చేసుకోవడం జరిగింది.

| క్ర.సం | రుణ ఖాతా నెం. | రుణగ్రహీత/ల/ సహరుణగ్రహీత/ల & గ్యారంటార్ల పేరు | తనఖా ఆస్తుల యొక్క వివరణ | డిమాండు నోటీసు తేది | చెల్లించవలసిన బకాయి మొత్తం(రూ.) | స్వాధీనత చేపట్టిన తేదీ & రకం |
|---|---|---|---|---|---|---|
| 2. | TPUTUR0057886 | ఎ నీరజ & ఎం బాలకృష్ణ | దిగువ ఆస్తి యావత్తు: చిత్తూరు జిల్లా, చిత్తూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కార్వేటీనగరం సబ్-జిల్లా, కార్వేడినగరం మండలం, కె.ఎం.పురం గ్రామ ఖాతాలు, గ్రామ కంఠం, సర్వే నెం.69/3, డోర్ నెం.1-36, 161.36 చ.గ.ల విస్తీర్ణం ఇంటి స్థలం, ఇందులో 505 చ.అ.ల గ్రౌండ్ ఫ్లోర్ ఆర్.సి.సి. కప్పు నివాస భవనం, 1వ అంతస్తు ఆర్.సి.సి. కప్పు నివాస భవనం యొక్క విస్తీర్ణం 200 చ.గ.లు మరియు ఎ.సి.సి. కప్పు నివాస భవనం విస్తీర్ణం 100 చ.అ.లు సహా అన్ని అనుబంధాలు మరియు అనుబంధంగా ఉన్న ఈజ్‌మెంట్ హక్కులు **సరిహద్దులు: ఉత్తరం:** ఎం.బాలకృష్ణకు చెందిన స్థలం, **దక్షిణం:** వెంకటమునికి చెందిన స్థలం, **తూర్పు:** సి.సి. రోడ్డు, **పడమర:** ఎ. చిన్న స్వామి ఇల్లు. | 23-12-2025 | రూ.11,36,977/- (పదకొండు లక్షల ముప్పై ఆరు వేల తొమ్మిది వందల డెభై ఏడు రూపాయలు మాత్రమే) 28.02.2026 నాటికి | 28.07.2026 లాంఛనప్రాయ స్వాధీనత |

ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపకూడదు. ఒకవేళ ఆస్తితో ఏవేని లావాదేవీలు జరిపితే **ఆప్టస్ ఫైనాన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్** వారి ఛార్జీకి లోబడి ఉండగలదు. హామీగల ఆస్తులు విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క ఉపసెక్షన్ (8) యొక్క నిబంధనలను రుణగ్రహీతల దృష్టికి తీసుకురావడం జరుగుచున్నది.

సం/- అధీకృత అధికారి,
ఆప్టస్ ఫైనాన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్